


# కరపత్రం

SINCE 2014

గురువారం జూలై 17 2025 | సంపుటి :0 | సంచిక :272 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం



పెద్దపల్లి: మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం.

2 లో

## నిమిష కేసులో కొత్త మలుపు

- »బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
- »న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- »ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



2 లో



# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

### ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

- »సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- »ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

వివరాలు 2 లో..

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

మిగతాది 2లో

- »అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- »కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- »టెలెమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం
- »సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

# సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, 2లో..



ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు
దళిత బంధు సాధనసమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్

# సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని ఆయన చెప్పారు. "రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారు? రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు.

కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు– పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ– పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ– ఏర్పాటు– చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ– ఏర్పాటు– చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ– నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు– చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే –టె–లిమెట్రీ– ఏర్పాటు–కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు– ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం–

బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు– తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ–ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు– తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

## ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత.....



కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి
ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రహదారి ప్రమాదంలో మృతి చెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే బండారు చొరవతో, దాతల సహకారంతో రూ.16.5 లక్షలు వారి వారి కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలో ఎస్సై అశోక్ కుటుంబానికి రూ.12 లక్షలు, అలమూరులో కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ.4.5 లక్షలు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్, మండల అధ్యక్షులు ఈదాల సత్తిబాబు, రామాంజుల శేషగిరి రావు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, సాలి సత్యనారాయణ, నల్లి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి....

### – ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....






కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి
మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలకు ఉచితంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లను సైతం అందజేస్తుందన్నారు. బుధవారం గుమ్మిలేరులో స్నేహ స్వచ్ఛంద సంస్థ,ఓఎన్జిసి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే కుట్టు మిషన్లను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొత్తం 30 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఓఎన్జిసి అందిస్తున్న తోడ్పాటుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

మొదటి పేజీ తరువాయి
తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ– కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ– సందర్భంగా టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతులు సంజీవ్



కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి
ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలోని రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు మన యువనాయకులు బండారు సంజీవ్ బహుమతులతో పాటు 50వేలు నగదు, సీల్డ్ ప్రోత్సాహకంగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత యువతలో టాలెంట్‌ను వెలికితీసే దిశగా ఎంతో దోహదపడతాయని యువ నాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు.

## కూటమి ఏడాది పాలనలోనే ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి



కొత్తపేట ( ఏపీ) కరపత్రం ప్రతినిధి
ఆత్రేయపురం మండలం ర్యాలిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో యువనాయకులు బండారు సంజీవ్ పాల్గొన్నారు.కూటమి ఏడాది పాలనలోనే ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి అనే రెండు అంశాల్లో ఎన్నో విజయాలు సాధించింది అని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. ఈ రోజు ఆత్రేయపురం మండలం ర్యాలిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు.వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నిమిష కేసులో కొత్త మలుపు

మొదటి పేజీ తరువాయి
యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు–ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు–ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు–ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

## సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

మొదటి పేజీ తరువాయి
లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు– పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు–న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ–ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ–ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు– వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు– మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

# పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం

మొదటి పేజీ తరువాయి
కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదు" అని శ్రీధర్‌బాబు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుందన్నారు. " ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలి" అని సూచించారు.



# స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వాలంబనకు ఇందిరా మహిళా శక్తి దోహదం

- ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నాం
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం
- జిల్లాకు 13000 కొత్త రేషన్ కార్డుల మంజూరు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి









**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థలంబన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి తెలిపారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులుగా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాటు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీశారు తప్ప ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదన్నారు. కానీ మా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంగారెడ్డి జిల్లాకు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయనున్నట్లు మంత్రి వివేక్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ కార్డు హామీల్లో భాగంగా ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 రాయితీ, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి చేయడమే కాకుండా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో క్యాంటీన్ల ఏర్పాటు, రాష్ట్రంలోని మొదటి పెట్రోల్ పంపు సంగారెడ్డిలో ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మహిళలతో పాఠశాల గదుల నిర్మాణం, కళాశాల గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సైతం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టనున్నట్లు చేప్పారు.

స్వయం సహాయక సంఘాల మహిళల ను కోటీశ్వరులుగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం

లిరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..

జిల్లాలోమహిళా సాధికారతతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా మార్చుడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు లిరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఒక స్వయం సహాయక సంఘం మహిళ గతంలో లక్ష రూపాయలు రుణం తీసుకున్నారని, ఈ రోజు సంఘాలకు 20 లక్షల లోన్ ఇవ్వడానికి బ్యాంకు వారు రెడీగా ఉన్నట్లు చెప్పడం నాకు ఎంతో సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేయూత పథకం ద్వారా గత 25 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి దామోదర్ నరసింహ తెలిపారు. పొదుపు సంఘాలను ఏకం చేసి ఆర్థికంగా ఎదిగేలా రెండు వేల సంవత్సరం నుండి అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 23 వేలకు పైగా ఉన్న స్వయం సహాయక సంఘాలకు రూ 30 కోట్ల వడ్డీ లేని రుణాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా ఒక పెద్ద పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వం జిల్లా మండల సమైక్యలకు సహకరిస్తున్నారు. జిల్లాలోని జాతీయ రహదారుల వెంట అరేకరం నుంచి రెండు ఎకరాల స్థలం వరకు ఆయా మండలాలకు చెందిన మండల సమైక్యలకు లేదా జిల్లా సమైక్యలకు అందజేసి ఆ ప్రాంతాలలో పెట్రోల్ పంపులు ఏర్పాటు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా మొట్టమొదటి పెట్రోల్ బంక్ మహిళలే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువులు, మందులు పిచికారి కోసం వినియోగించే డ్రోన్లు, ఓం మహిళా క్యాబ్ డ్రైవర్ల శిక్షణ లాంటి కార్యక్రమాలు జిల్లాలో వినూత్నంగా చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 23 వేల స్వయం సహాయక సంఘాలకు 30 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఏడాది 460 ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళికల రూపొందించినట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలను పెద్దపెద్ద వ్యాపారులుగా మార్చుడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తోడ్పాటు అందిస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేసినట్లు ఇప్పటివరకు జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 26 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. మహిళా సంఘాలు ముందుకు వస్తే భవిష్యత్తులో అన్ని కేజీబీవీలు, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుండి మూడు కోట్ల వరకు ఉన్న భవన నిర్మాణం పనులు సైతం అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా శక్తి సమూహాల ద్వారా భవిష్యత్తులో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు మహిళా శక్తి, మహిళా సమూహాల ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో కూడా విజయవంతంగా నడుపుతున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రుల చేతుల మీదిగా సంగారెడ్డి నియోజక వర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను, మహిళా సంఘ సబ్యులకు ఋణ భీమా, ప్రమాద భీమా చెక్కులను మహిళా సంఘాలకు బ్యాక్ లింకెజీ ఋణాలను, అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడిడిఆర్డిఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని జర్నలిస్ట్ కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రధానం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 16:**


గోదావరిఖనిలో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న ఎ.సంపత్ కుమార్ నిజామాబాద్ జిల్లా తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం జరిగిన కాన్వకేషన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్టు దేవ్ వర్మ, ఎల్ఐసీటీ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్, వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. 'రోల్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్ ప్రమోషన్ ఆఫ్ సోషల్ అవేర్ నెస్ ఎ స్టడీ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ ఇన్ తెలంగాణ అనే అంశంపై యూనివర్సిటీ అకాడమిక్ డీన్ ప్రొఫేసర్ ఘంట చంద్రశేఖర్ పర్యవేక్షణలో సంపత్ కుమార్ పీహెడీ పూర్తి చేశారు. సంపత్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల సహచర జర్నలిస్ట్ లు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఖనిలో రూ.15 కోట్లతో కళాభవన్ నిర్మిస్తా

### - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 16:**


గోదావరిఖని 28వ డివిజన్ హనుమాన్ నగర్ సర్వే నంబర్ 690 అంగడి బడి స్థలంలో ఆధునిక హంగులతో అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా కళాభవన్ ఆడిటోరియం నిర్మాణం సుమారు రూ. 15 కోట్లతో వచ్చే సంవత్సరం జనవరి నెలలో కొత్త బడ్జెట్ తో చేపడుతామని ఎమ్మెల్యే తెలిపారు. గత 40 సంవత్సరాలుగా గోదావరి కళా సంఘాల సమాఖ్య కళాకారులు కళాభవన్ గురించి అడుగుతున్నారని వాస్తవంగా ఇక్కడ ఎలాంటి ఆడిటోరియం లేకపోవడం విచారకరమని దాని యొక్క ప్రాముఖ్యతను గుర్తించినామని ప్రస్తుతము కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని, వచ్చే సంవత్సరం తప్పకుండా కళాభవన్ నిర్మిస్తామని వారు అన్నారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మే నెలలో నిర్వహించిన గోదావరిఖని కళోత్సవాలు చిత్రమాలికల ఫోటో ఫ్రేమ్ ను కళాకారులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కళాభవన్ నిర్మాణం గురించి అడగగా ఎమ్మెల్యే స్పందించారు. కళాకారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్యతో పాటు ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శోగాల వెంకటి, సలహాదారులు కాసిపాక రాజమౌళి, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, వీరేందర్, ఎన్ఎస్యుఐ ప్రెసిడెంట్ దాసరి విజయ్, మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు, కాంగ్రెస్ నాయకులు గుండేటి రాజేష్ పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో వరుణ దేవుడి కోసం గ్రామ దేవతలకు జలాభిషేకం








**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూలై 16**
వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న కాట్రపల్లి గ్రామ ప్రజలు వరుణ దేవుడి కరుణ కోసం గ్రామ దేవతలకు ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. ఎండిపోతున్న పంటలను కాపాడాలని, పాడి పశువులు సమృద్ధిగా వృద్ధి చెందాలని కోరుతూ గ్రామస్తులంతా ఏకమై ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.వేసవి కాలాన్ని తలపించేలా ఉన్న ప్రస్తుత వర్షాకాల పరిస్థితులతో రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భగవంతునిపై విశ్వాసంతో, తమ గ్రామ దేవతలైన హనుమాన్ దేవాలయం, సీతారామచంద్ర వారి దేవాలయం, శివాలయం, భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ తల్లి దేవాలయం, ఎల్లమ్మ తల్లి దేవాలయం, నాగేంద్ర స్వామి దేవాలయం, కట్ట మైసమ్మ, గడి మైసమ్మ, దుర్గమ్మ తల్లి దేవాలయాల్లో ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. గ్రామస్థులు తమ చేతులతో బిందెల కొద్దీ నీటిని తెచ్చి గుళ్లలోని దేవతా విగ్రహాలపై పోస్తూ, వానలు కురవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రావుల అనిత వెంకట్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెరుమాండ్ల బిక్షపతి, తాజా , తాజా మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్, బాణాల కుమార్, బొల్లా చంద్రమౌళి, రావుల సురేందర్, ముప్పు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామానికి వర్షాలు కురిసి, పంటలు పండి, పశు సంపద వృద్ధి చెందాలని గ్రామ ప్రజలంతా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జలాభిషేకంతో వరుణ దేవుడు కరుణిస్తాడని గ్రామ ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

## ఘనంగా మడేలయ్య స్వామి బోనాల జాతర

- రజకుల ఆరాధ్యదైవానికి భక్తుల మొక్కులు





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 16:**
రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి బోనాల జాతరను ఎల్బీనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా అడ్డగుంటపల్లి పల్లి లోని శ్రీ మడేలయ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు.ఆలయంలో స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రజకులు స్వామివారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మడేలయ్య స్వామి బోనాలను మరింత వైభవంగా, ఐక్యతతో నిర్వహిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్, మామిడి పోషం, గూడెపూ రామచందర్, మామిడి రాజయ్య, పూసాల రాజయ్య, కొత్తపెల్లి శంకర్, పున్నం సారయ్య,మామిడి కుమార్, మామిడి మహేందర్, మామిడి అశోక్, మామిడి రమేష్, పూసాల శ్రీనివాస్, పూసాల శీను,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిఎం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 16:**
రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి రామగుండం -1 ఏరియా అధ్వర్యంలో గురువారం ఆర్జీ.1 జిడీకే ఓసి 5లో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్లాంటేషన్ కోసం చేపట్టవలసిన ఏర్పాట్లను ఆర్జీ.1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ అధికారుల బృందంతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా ఇందుకు సంబందించి ప్రాజెక్ట్ ఉన్నత అధికారులతో సమిక్షించారు. తదనంతరం జిడీకే ఓసి 5 డంపు పైకి వెళ్లి ప్లాంటేషన్ స్థలాన్ని పరిశీలన చేయటం జరిగింది. రేపు ముఖ్య అతిథులు రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి చేతుల మీదుగా వన మహోత్సవ మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందునా ఇందుకు సంబందించిన అన్ని రకాల ఏర్పాట్లను, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్లాంటేషన్ కు సంబందించిన మొక్కలను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలు నాటుటకు వీలుగా గుంతలను ఏర్పాటు చేయాలని, స్టేజి ఏర్పాటు, షామియాన, వాహన పార్కింగ్, సిటింగ్ తదితర పనులను వెను వెంటనే చేపట్టాలని, ఎక్కడ కుడా ఎలాంటి ఇబ్బందులుకలుగా కుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని సంబందిత అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజియం ఫారెస్ట్ బానోతు కర్ణ, డి.జిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, ఏరియా ఇంజనీరు పి.రమేష్, మేనేజర్ అనిల్ గబాలే, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సేఫ్టి అధికారి పోనోగోటి శ్రీనివాస్, సీనియర్ పిఒ హనుమంత రావు, సర్వే అధికారి చంద్ర మౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు వేగవంతం చేయాలి









- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- అన్ని మందులు అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జమ్మికుంట సామాజిక ఆస్పత్రి సందర్శన

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 16**
జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు.

ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆడపిల్ల సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా పాల్గొన్నారు.

# రామగుండంకు పార్ట్ టైమ్ ఎమ్మెల్యేనా... ఫుల్ టైమ్ ఎమ్మెల్యేనా..?









- ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే రెచ్చిపోతూ హద్దులు మీరి మాట్లాడుతున్న కిందిస్థాయి నాయకులు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 16:**
రామగుండంకు పార్ట్ టైమ్ ఎమ్మెల్యేనా... ఫుల్ టైమ్ ఎమ్మెల్యేనా..? అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే కిందిస్థాయి నాయకులు రెచ్చిపోతూ హద్దులు మీరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజాస్వామ్య పద్ధతులు తుంగలో తొక్కబడ్డాయని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో గోదావరి నది నిండుకుండలా ఉప్పొంగేదని, కానీ కాంగ్రెస్ హయాంలో గోదావరి ఎడారిగా మారిపోయిందని విమర్శించారు. బూడిదలో కూడా కమిషన్లు వస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పార్టీ ర్యాలీలకు ఆంక్షలు విధిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవని ప్రశ్నించారు. పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు క్వాటర్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, ఇప్పటి వరకు ఎన్ని క్వాటర్లు కట్టించారో తెలపాలని డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో ఇళ్లను కూల్చివేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదు. మహిళలకు రూ.2500, వృద్ధులకు పెంచుతామన్న పెన్షన్ ఇప్పటి వరకు పెరగలేదని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండంలో అరాచక పాలన కొనసాగుతోందని, హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరు మాట్లాడినా దాడులకు పాల్పడుతున్నారు,

# స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికై ఉత్పత్తుల విక్రయ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**





తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా, బుధవారం నర్సాపూర్ మునిసిపాలిటీ కార్యాలయము పరిధిలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేలా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా. హాజరయ్యారు.స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడానికి మరియు పట్టణ పేదలకు ఆర్థిక అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది ఎస్ హెచ్ జి మేళా ద్వారా స్వయం సహాయక సంఘాలు వారి ప్రతిభను ప్రదర్శించడానికి, వారి పరిధిని విస్తరించడానికి మరియు వారి సంస్థలను స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ శ్రీరామ్ చరణ్ రెడ్డి మేనేజర్ శ్రీ వి మధుసూదన్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి మెప్మా కోఆర్డినేటర్ దేవపాల , స్వయం సహాయక బృందాలు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ కార్పొరేట్ హాస్పత్రుల దోపిడీని అరికట్టాలి

- నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి
- అనవసరమైన టెస్టులు, ఆపరేషన్ ,మెడిసిన్,పేరుతో జరిగే దోపిడిని అరికట్టాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి నరేష్ పటేల్




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 16**
జమ్మికుంట మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు ముద్దమల్ల చరణ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు కార్పొరేట్ హాస్పిటల్స్ యొక్క ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతుందని ప్రజల యొక్క అవసరాన్ని అవకాశంగా తీసుకుని లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు అనవసరమైన టెస్టులు మెడిసిన్ పేరుతో విచ్చలవిడి గా డబ్బులు దండుకుంటున్నారు అనవసరమైన ఆపరేషన్ చేసి ప్రజల యొక్క ప్రాణాలతో చెలగాటంమాడుతున్నారని ఆయన అన్నారు, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు డయాగ్నస్టిక్స్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం లేకపోవడం వల్ల అనవసరమైన టెస్టులు చేసుకుంటూ తప్పుడు రిపోర్టులు ఇస్తూ అమాయకమైన ప్రజల దగ్గర డబ్బులు దండుకుంటున్నారు జమ్మికుంట హుజురాబాద్ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా రెన్యువల్ చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు నడుస్తున్నాయని వారు అన్నారు.

కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ అర్హత లేని డాక్టర్స్ తో వైద్యం చేయించడం వల్ల రోగుల ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి అని గుర్తు చేశారు ఇలాంటి సందర్భాల్లో జిల్లా వైద్యాధికారులు కఠినంగా వ్యవహరించి అనుమతుల్లేని ఆస్పత్రులను డయాగ్నొస్టిక్ సెంటర్ లను సీజ్ చేయాలని అన్నారు,

వైద్య అధికారులు కంటి తడుపు చర్యలతో సరిపెడుతున్నారని దీనివలన ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ తన ఇష్ట రాజ్యాంగ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జీవన్ అబ్దుల్ సాయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితులకు అందించిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 16**




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తేదీ 16/7/2025 రోజున జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ పట్టణములో అంగడి బజారు కావచ్చు బిజీ ఏరియాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేనిదే ఇలాంటి సంఘటనలు జరగడం స్వభావంగా జరుగుతున్నాయని ఇందుకు ఉదాహరణ చిలుక రంజిత్ తండ్రి పోచయ్య అను అతడు ఆబాది జమ్మికుంటలో 2024 03 31 రోజున రియల్ మీ 11 మొబైల్స్ ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నీ సంప్రదించగా వారి యొక్క ఫోన్ల ఈమెగా నెంబర్ ద్వారా సెయిర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితులకి అందించడం జరిగింది కావున ఎవరైనా తన మొబైల్ ఫోన్స్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సెయిర్ పోర్టల్ లో అప్లోడ్ చేపించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ సూచించారు